ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 21.05.2024 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రాగానే సామాన్య ప్రజలను ఇబ్బందుల పాలు చేసిన నేరస్తులను కటకటాల వెనుక పెట్టిందని ప్రధానమంత్రి , బిజేపి సీనియర్ నాయకుడు నరేంద్ర మోదీ అన్నారు.
2. అవినీతి ఆరోపణలు ఎదుర్కొనే వారికి బిజేపిలో స్థానం లేదని కేంద్ర మంత్రి , బిజేపి నాయకుడు రాజ్ నాథ్ సింగ్ స్పష్టం చేశారు.
3. ఢిల్లీ మద్యం కుంభకోణంలో మనీలాండరింగ్ కేసుకి సంబంధించి ఢిల్లీ మాజీ ఉప ముఖమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుడు మనీష్ సిసోడియా నిర్బంధాన్ని ఢిల్లీలోని రౌస్ ఎవెన్యూ కోర్ట్ ఈనెల 31వ తేదీ వరకు పొడిగించింది.
4. గత వారం థాయిలాండ్ ఓపెన్ సూపర్ 500 బ్యాడ్మింటన్ టోర్నమెంట్ లో గెలుపుతో మన దేశానికి చెందిన సాత్విక్ సాయిరాజ్ రంకిరెడ్డి, చిరాగ్ శెట్టి బ్యాడ్మింటన్ వరల్డ్ ఫెడరేషన్ (BWF) తాజా ర్యాంకింగ్స్ లో అగ్రస్థానాన్ని నిలబెట్టుకున్నారు.

**EVE. PM UP PROGRAM:** బహుజన సమాజ్వాది పార్టీ సమాజ్వాది పార్టీ నేరస్తులను సమర్థిస్తున్నాయని ప్రధానమంత్రి , సీనియర్ బిజెపి నేత నరేంద్ర మోడీ ఈరోజు ఉత్తర్ ప్రదేశ్ ప్రయాగ్రాజ్ జిల్లాలో ఎన్నికల ర్యాలీలో విమర్శించారు. ఈ పార్టీల హయాంలో గత ప్రభుత్వ పాలనలో మాఫియాకు, నేరస్తుల ముఠాలు విచ్చలవిడిగా పేద ప్రజల దగ్గర నుంచి స్థలాలను యదేచ్ఛగా ఆక్రమించుకునే వారిని, బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత వారందరూ జైళ్ళలో ఉన్నారని మోడీ అన్నారు. ప్రయాగరాజ్ నుంచి పోటీ చేస్తున్న బిజెపి అభ్యర్థి నీరజ్ త్రిపాఠి, ఫూల్ పూర్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న ప్రవీణ్ పటేల్ లకు మద్దతుగా ప్రధానమంత్రి ప్రచారం నిర్వహించారు. కొద్దిసేపటి

తర్వాత ప్రధానమంత్రి వారణాసి చేరుకుని తన నియోజకవర్గంలో 25 వేల మంది మహిళలతో సమావేశంలో పాల్గొంటారు. అనంతరం సంపూర్ణానంద సంస్కృత విశ్వవిద్యాలయంలో జరిగే మాతృ శక్తి సమ్మేళనం లో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో గృహిణులు డాక్టర్లు టీచర్లు వ్యాపారులు లాయర్లు క్రీడాకారులు పాల్గొంటారు. ఈరోజు రాత్రి ప్రధానమంత్రి వారణాసిలో బస చేసి రేపు ఉత్తరప్రదేశ్లో 2 ర్యాలీలలో పాల్గొంటారు. ఇదిలా ఉండగా ఉత్తర్ ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ బలరాంపూర్ సిద్ధార్థ నగర్ సంత్ కబీర్ నగర్ బస్తి నిజాంబాద్ జిల్లాలలో ఈరోజు ర్యాలీ నిర్వహిస్తారు. రాష్ట్రంలో ప్రతి నేరస్తునికి మాఫియాతో సమాజ్వాది పార్టీతో సంబంధం ఉందని ఆయన ఆరోపించారు. సమాజ్వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ ఈరోజు తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లలితేష్ పతి త్రిపాఠి కి మద్దతుగా bhadohi లో ఎన్నికల ర్యాలీ నిర్వహించారు. బిజెపి కనీసం 140 స్థానాలలో కూడా గెలవదని ఆయన అన్నారు.

NSD

**JHARKHAND-RAJNATH SINGH-RALLY:** ఝార్ఖండ్ లో జార్ఖండ్ ముక్తి మోర్చా అధికారంలోకి వచ్చాక , రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి లేకపోగా , అవినీతి పెరిగిందని రక్షణ మంత్రి , సీనియర్ బిజెపి నాయకుడు రాజ్ నాథ్ సింగ్ విమర్శించారు. పార్టీ అభ్యర్థి dhullu మహాతోకి మద్దతిస్తూ, బొకారోలో ఎన్నికల ర్యాలీలో ఆయన ప్రసంగించారు. రాజ్నాథ్ సింగ్, మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ ని విమర్శిస్తూ , అతని సహచరుడి నివాసంలో అధికారులు అధిక మొత్తంలో నగదు ని స్వాధీనం చేసుకున్నారని , ఇటువంటిది ముఖ్యమంత్రి ప్రమేయం లేకుండా జరగదని కూడా ఆయన ఆరోపించారు. బీజేపీ ఝార్ఖండ్ కి ముగ్గురు ముఖ్యమంత్రులను అందించిందని , వారిపై ఎలాంటి అవినీతి ఆరోపణలు లేవని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ఒకవేళ తమ పార్టీ నేతలు ఎవరైనా అవినీతికి పాల్పడితే వారికి పార్టీలో ఎలాంటి స్థానం ఉండదని , వారు జైలు పాలు కూడా అవుతారని ఆయన అన్నారు. మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్పేయి , ఝార్ఖండ్ ని ప్రత్యేక రాష్ట్రంగా చేసి, రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడ్డారని కూడా రాజ్నాథ్ సింగ్ గుర్తు చేశారు.

NSD

**JHARKHAND-KEJRIWAL –RALLY:** జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సొరేన్ ను జైలు పాలు చేయడం రాజకీయ కుట్రలో భాగమని ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుడు ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఈరోజు ఆరోపించారు. జంషెడ్పూర్ లో ఒక ఎన్నికల సభలో మాట్లాడుతూ ఆయన హేమంత్ భార్య కల్పనా సురేన్ ప్రస్తుతం ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఒక సవాలు విసిరారు అని ప్రజలు ఆమెని ఆదరించాలని పిలుపునిచ్చారు . దేశంలో గిరిజన వర్గానికి చెందిన అతి పెద్ద నాయకుడైన హేమంత్ సోరేన్ గురించి ప్రస్తావిస్తూ ఆయన ఝార్ఖండ్ ముక్తి మోర్చా వ్యవస్థాపకుడు శిబు సోరెన్ ఝార్ఖండ్ కు పేరే రాష్ట్రం హోదా తెచ్చేందుకు ఎంతగానో పోరాటం చేశారని గుర్తు చేశారు. ఈనెల 25వ తేదీన ఆరో విడత పోలింగ్ లో జంషెడ్పూర్ లో ఎన్నికలు జరగనున్నాయి.

NSD

**JAISHANKAR-IRAN:** భారత విదేశాంగ శాఖ మంత్రి డాక్టర్ ఎస్ జై శంకర్ ఈరోజు న్యూఢిల్లీలోని ఇరాన్ రాయబార కార్యాలయా న్నిసందర్శించి విమాన ప్రమాదంలో మరణించిన ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రేసి , విదేశాంగ మంత్రి హుస్సేన్ అమర్ అబ్దుల్లాహిన్ లకు సంతాపం తెలియజేశారు. ఇండియా ఇరాన్ సంబంధాలు మెరుగుపడడంలో వారి చేసిన కృషి ఎప్పటికీ గుర్తుంటుందని , భారత ప్రభుత్వం ఈ కష్ట సమయంలో ఇరాన్ ప్రజలకు సంఘీభావం తెలియజేస్తుందని జయశంకర్ సామాజిక మాధ్యమం ద్వారా తెలియజేశారు.

NSD

**JHARKHAND-SINHA- NOTICE**: ఝార్ఖండ్లో హజారీ బాగ్ లో ప్రస్తుత బీజేపీ ఎంపీ జయంత్ సిన్హా ఎన్నికల్లో ఓటు వేయనందుకు రాష్ట్ర బిజెపి ఆయనకు షో కాజ్ నోటీస్ జారీ చేసింది. చత్ర కోడర్మ హజారీబాగ్ పార్లమెంటరీ స్థానాలకు నిన్న ఐదో విడత పోలింగ్లో ఎన్నికలు జరిగాయి . జార్ఖండ్లో ఇది రెండో విడత ఎన్నికలు. జయంత్ సింహ్ తన ఓటు హక్కు వినియోగించుకోకపోవడం వల్ల పార్టీ ప్రతిష్ట దెబ్బతిందని అంటూ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదిత్య సాహో ఈ నోటీసు జారీ చేశారు. షో కాజ్ నోటీస్కు జవాబు ఇచ్చేందుకు జయంత్ సింహకు రెండు రోజులు గడువు ఇచ్చారు. జయంతి సిన్హా తండ్రి మాజీ కేంద్రమంత్రి యశ్వంత్ సిన్హా తన భార్యతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు. ధన్బాద్ ప్రస్తుత ఎమ్మెల్యే అయిదుగురు బ్లాక్ ప్రెసిడెంట్ ల కూడా పార్టీ ఎన్నికల కార్యకలాపాల్లో ఎటువంటి ఆసక్తి చూపనందుకు పార్టీ అభ్యర్థికి సహకరించినందుకు షో కాజ్ నోటీసులు జారీ చేశారు.

NSD

**AAP MLA-BJP:** పంజాబ్ కి చెందిన ఆమ్ ఆద్మీ పార్టీ మాజీ ఎమ్మెల్యే జగ్బీర్ సింగ్ బ్రార్ ఈరోజు భారతీయ జనతా పార్టీలో బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్ చూగ్ సమక్షంలో న్యూఢిల్లీలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయనను పార్టీలో చేర్చుకున్నారు.

NSD

**SISODIA CUSTODY:** ఢిల్లీ మద్యం కుంభకోణంలో మనీలాండరింగ్ కేసుకి సంబంధించి ఢిల్లీ మాజీ ఉప ముఖమంత్రి ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుడు మనీష్ సిసోడియా నిర్బంధాన్ని ఢిల్లీలోని రౌస్ ఎవెన్యూ కోర్ట్ ఈ నెల 31వ తేదీ వరకు పొడిగించింది. ఈ కేసులో తదుపరి విచారణ ఈనెల 31వ తేదీన జరుగుతుంది. గత ఏడాది ఫిబ్రవరి 26వ తేదీన సిబిఐ అరెస్ట్ చేసిన నాటి నుంచి సిసోడియా న్యాయ నిర్బంధంలో ఉన్నారు. అనంతరం ఆయనను ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ రేట్ అరెస్టు చేసింది. కేసు విచారణలో అభియోగాలు నమోదు చేసే ప్రక్రియను నిందితుడు ఆలస్యం జరిగేలా ప్రయత్నం చేస్తారని అంటూ ఈడి సిబిఐ ఆయనకు బెయిల్ ఇవ్వరాదని వాదిస్తున్నాయి. సిసోడియా బెల్ పిటిషన్ ప్రస్తుతం ఢిల్లీ హైకోర్టు పరిశీలనలో కూడా ఉంది.

NSD

**CRUDE OIL:** అంతర్జాతీయ ముడి చమురు ధరలు ఈరోజు ఒక డాలర్ మేరకు తగ్గాయి. అమెరికాలో ద్రవ్యోల్బణం వల్ల వడ్డీ రేట్లు మరి కొంతకాలం అధికంగా ఉంటాయన్న పెట్టుబడిదారుల అంచనాలను తలకిందులు చేస్తూ ఈ ధరలు తగ్గాయి. బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ఫ్యూచర్స్ ధర 1.55 డాలర్ల మేరకు తగ్గి రెండు డాలర్ల 41 సెంట్ల వద్ద నిలవగా వెస్ట్ texas ఇంటర్మీడియట్ ముడి చమురు ధర 1.68% తగ్గి 78 డాలర్ల 46 సెంట్లు వద్ద నిలిచింది.

NSD

**EU-AI RULE:** యూరోపియన్ యూనియన్ లో మంత్రులందరూ ఎట్టకేలకు కృత్రిమ మేధస్సు చట్టానికి ఏకగ్రీవంగా తుది ఆమోదం తెలియజేశారు. ఉపాధి కల్పనా చట్టాల అమలు మొదలైన హై రిస్క్ పరిస్థితుల్లో కృత్రిమ మేధస్సు వినియోగాన్ని నియంత్రించేందుకు ఈ చట్టాన్ని రూపొందించారు

కృత్రిమ మేధస్సు సాంకేతిక పరిజ్ఞానం ఇంకా ఆవిర్భావ దశలో ఉండగానే దానివల్ల తలెత్తే ప్రమాదాలను ముందుగా ఊహించి కృత్రిమ మేధస్సు నియంత్రణకు అంతర్జాతీయ ఎజెండాను రూపుదిద్దెందుకు ఈ చట్టం ఉపయోగపడుతుందని యూరోపియన్ యూనియన్ మంత్రులు భావిస్తున్నారు. కొన్ని రకాల పరిస్థితుల్లో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ వినియోగానికి కొన్ని ప్రమాణాలు నిబంధనలు పాటించవలసి ఉంటుంది.

NSD

**FLIGHT-DEATH:** లండన్ నుంచి వచ్చే సింగపూర్ ఎయిర్లైన్స్ విమానం వాతావరణ పరిస్తితి బాగాలేని కారణంగా విపరీతమైన ఊపుకి గురికాగా , ఒక వ్యక్తి మరణించగా , చాలామంది గాయపడ్డారు. దీంతో విమానం ఈరోజు బ్యాంకాక్ లో అత్యవసరంగా ల్యాండ్ అయింది. ఈ విమానంలో మొత్తం 211 మంది ప్రయాణికులు , 18 మంది సిబ్బంది ఉన్నట్లు విమాన సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది. అసలు ఖచ్చితంగా ఏం జరిగిందో ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది. ప్రయాణికుల వైద్య చికిత్స నిమిత్తం, తాము థాయ్ అధికారులతో పనిచేస్తున్నట్లు విమాన సంస్థ వెల్లడించింది.

NSD

**BADMINTON RANKING:** ప్రముఖ భారత పురుషుల బ్యాడ్మింటన్ డబుల్స్ సాత్విక్ సాయిరాజ్ రంకిరెడ్డి - చిరాగ్ శెట్టి లు , గత వారం థాయిలాండ్ ఓపెన్ సూపర్- 500 లో విజయం సాధించిన అనంతరం , ఇటీవలి బ్యాడ్మింటన్ వరల్డ్ ఫెడరేషన్ ర్యాంకింగ్ లో అగ్రస్థానంలో నిలిచారు. టోర్నీ ప్రారంభానికి ముందు సాత్విక్ - చిరాగ్ లు మూడవ స్థానంలో నిలవగా , చైనాకు చెందిన లియాంగ్ వెయ్ కేంగ్ - వ్యాంగ్ చాంగ్ లను అధిగమించి , మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నారు. సాత్విక్ - చిరాగ్ లు టోర్నమెంట్ లో ఎంతో ప్రతిభ కనబరిచి, స్ట్రెయిట్ గేమ్స్ లో అన్ని మ్యాచుల్లో గెలిచారు.

NSD

**ANKIT:AK SSP-I 21.05.2024**

**EVE. PM UP PROGRAM**

Prime Minister and senior BJP leader Narendra Modi today attacked BSP and Samajwadi party in a political rally in Prayagraj district of Uttar

Pradesh and said that these parties gave patronage to criminal elements. PM Modi said that Mafia was given free hand in earlier regimes and they used to grab land of poor and downtrodden but after BJP came into power now such elements are behind bars. Prime Minister campaigned for BJP candidates Neeraj Tripathi from Prayagraj and Praveen Patel from Phoolpur constituencies.

Prime Minister will reach Varanasi in a short while from now and will interact with more than 25 thousand women today in his parliamentary constituency. He will attend the 'Matri Shakti Sammlelan' at Sampurnanand Sanskrit University. Mr Modi will interact with the women -- homemakers, doctors, teachers, business owners, advocates, and athletes -- during the program. Women will play every role in this one hour long Sammelan including comparing and other activities. Prime Minister will stay in Varanasi tonight and tomorrow he will address two more rallies in Uttar Pradesh.

On the other hand Chief minister of Uttar Pradesh Yogi Adityanath addressed rallies in Balrampur, Siddharth Nagar, Sant Kabir Nagar Basti and Azamgarh districts today. He alleged that every criminal and mafia element in the state has connections with Samajwadi party. Yogi said that double engine government of BJP is doing development without any appeasement. Samajwadi party chief Akhilesh Yadav today addressed political rally in Bhadohi in support of TMC candidate Lalitesh Pati Tripathi. He said that BJP is not going to win even 140 seats in the country.

<>**SUSHIL CHANDRA TIWARI /LUCKNOW/MAIL/1710 HRS**

**ANKIT:AK** **SSP-I**

**21.05.2024**

**JHARKHAND-RAJNATH SINGH-RALLY**

Defence Minister and senior BJP leader Rajnath today slammed the Jharkhand Mukti Morcha and its leaders, stating that since the JMM government came to power, corruption has increased, hampering the development of the state.

Addressing an election rally in Bokaro for party candidate Dhullu Mahto, Mr. Singh criticized the former Chief Minister Hemant Soren without naming him for the recovery of huge stash of cash found at the residence of his associate. He alleged that this can never happen without chief minister’s involvement.

Addressing an election rally in Bokaro for party candidate Dhullu Mahto, Mr. Singh criticized the former Chief Minister Hemant Soren,

without naming him, for the recovery of a huge stash of cash found at the residence of his associate. He alleged that this can never happen without chief minister’s involvement.

He said BJP has given three Chief Ministers to Jharkhand in the form of Raghubar Das, Babulal Marandi and Arjun Munda and nobody can point finger towards them for corruption allegations.  He said, if someone from the party is found in the graft case he will have no place in the party and will be put behind bars. He added that during Congress regime corrupts were given refuge.

He said, former Prime Minister Atal Bihari Vajpayee made Jharkhand a separate state for its overall development. He said during the last 10 years, banks in the country are in profit to the tune of three lakh crore rupees.

He added that if any minister from BJP’s government is found in graft case he/she will face immediate expulsion from the party.

He appealed people to make Dhullu Mahto victorious with huge margin. Mahto is a sitting MLA of the BJP from Bagmara legislative assembly seat that comes under Dhanbad district.

<><><>**KUNAL V. SHINDE, RANCHI,MAIL,1539 HRS**

**ANKIT:AK** **SSP-I**

**21.05.2024**

**JHARKHAND-KEJRIWAL -RALLY**

Aam Aadmi Party leader and Delhi Chief Minister Arvind Kejriwal, while addressing an election rally in Jamshedpur today, alleged that the imprisonment of former Jharkhand CM Hemant Soren is part of a political conspiracy.

He said Kalpana Soren, the wife of Hemant Soren, is holding the fort and has posed a challenge to Prime Minister Narendra Modi.

Saying that Hemant Soren is the biggest leader belonging to the tribal community in the country, he said JMM patriarch Shibu Soren had fought hard to make Jharkhand a separate state.

Sameer Mohanti, a sitting MLA from the Baharagoda legislative assembly seat, is contesting from Jamshedpur as Jharkhand Mukti Morcha's candidate. He is pitted against BJP's Bidyut Baran Mahto.

Jamshedpur will vote in the sixth phase of polling in the country on 25th May. <><><>

**KUNAL V. SHINDE, RANCHI,MAIL,1738 HRS**

**ANKIT** **SSP-I**

**21.05.2024**

**JAISHANKAR-IRAN**

External Affairs Minister Dr S Jaishankar today visited the Embassy of Iran in New Delhi to convey India's deepest condolences on the tragic death of Iranian President Ebrahim Raisi and Foreign Minister Hossein Amir-Abdollahian.

In a social media post, Dr Jaishankar said, they will always be remembered as friends of India who contributed immensely to the growth of the India-Iran relationship.

He said, Government of India stands in solidarity with the people of Iran at this very difficult time.

**<><>ANUPAM/1728 HRS**

**ANKIT:AK** **SSP-I**

**21.05.2024**

**JHARKHAND-SINHA- NOTICE**

The Jharkhand BJP has issued a show cause notice to sitting Hazaribagh Lok Sabha MP Jayant Sinha for not casting his vote in the election. Hazaribagh, along with two other parliamentary seats, namely Chatra and Koderma, went to polls yesterday in the fifth phase of polling across the country and the second phase in Jharkhand.

The notice was issued by party’s state general secretary Aaditya Sahu who said that party’s image has been maligned as Sinha did not exercised his right to franchise. Sinha has been given two days time to reply to the show cause notice.

Jayant Sinha’s father and former Union Minister Yashwant Sinha exercised his right to franchise along with his wife.

Meanwhile, sitting MLA from Dhanbad and five block presidents have also been served show cause notices for not showing any interest in the election activities of the party and for not cooperating with the party candidate.<><><>

**KUNAL V. SHINDE, RANCHI,MAIL,1543 HRS**

**PARAS** **FSP-I**

**21.05.2024**

**AAP MLA-BJP**

Former Aam Aadmi Party MLA from Punjab Jagbir Singh Brar today joined BJP. He was inducted into party in the presence of BJP National General Secretary Tarun Chugh at the party headquarters in New Delhi.

**<><>PALLAVI/1328 HRS**

**PARAS FSP-I**

**21.05.2024**

**SISODIA CUSTODY**

Delhi's Rouse Avenue Court today extended till 31st May judicial custody of former Deputy Chief Minister and Aam Aadmi Party leader Manish Sisodia in a money laundering case linked to excise policy scam. The matter will now be heard on 31st of this month. Sisodia has been in judicial custody since February 26 last year after he was arrested by the CBI. Later, he was arrested by the ED.

Both ED and CBI opposed any relief to Sisodia on the ground that there are concerted efforts by the accused to delay the process of framing charges in the cases.

Bail plea of Sisodia is also pending before Delhi High Court, which had on May 14 reserved its order after hearing arguments on behalf of the AAP leader, CBI and ED. <><>

**Ashok Shukla/Net/1328**

**ANKIT SSP-II**

**21.05.2024**

**CRUDE OIL**

Oil prices dropped by more than 1 dollar today, extending losses on investor expectations that lingering U.S. inflation could keep interest rates higher for longer, depressing consumer and industrial demand.

The Brent Crude Oil futures was down by 1.55 percent to trade at 82 dollar and 41 cents and West Texas Intermediate was lower too by 1.68 percent at 78 dollar and 46 cents, when the reports last came in.

**<><><> SUDHIR/MM/1753 HRS**

**ANKIT SSP-II**

**21.05.2024**

**EU-AI RULE**

European Union ministers have unanimously given their final approval

to the Artificial Intelligence Act. It is a major new law that regulates the use of the trans  formative technology in "high-risk" situations, such as law enforcement and employment.

According to media reports, the European Union hopes that laying down strict AI rules relatively early in the technology's development will address the dangers in time and help shape the international agenda for regulating AI.

Systems intended for use in "high-risk" situations, listed in the law's annexes, will have to meet various standards and other things. Some uses, such as Chinese-style social credit scoring, will be banned outright.

**<><><> NET/IANS/GK/1650 HRS**

**ANKIT** **SSP-II**

**21.05.2024**

**FLIGHT-DEATH**

One person has been killed and several others injured on a Singapore Airlines flight from London that was hit by severe turbulence. The plane made an emergency landing in Bangkok today.

The Airline in a statement said that the flight was carrying a total of 211 passengers and 18 crew.

However, it is still unclear on as to what exactly happened on board the flight.

The airline added that it was working with Thai authorities to provide medical assistance to passengers.

**<><><> NET/GK/1632 HRS**

**ANKIT** **SSP-II**

**21.05.2024**

**BADMINTON RANKING**

The star Indian men's badminton duo of Satwiksairaj Rankireddy and Chirag Shetty have regained their top spot in the latest Badminton World Federation (BWF) Rankings after a remarkable victory at the Thailand Open Super 500 in Bangkok last week.

Before the tournament, Satwik and Chirag were ranked third but managed to surpass China's Liang Wei Keng and Wang Chang. South Korea's Min Hyuk Kang and Seung Jae Seo hold the third position.

Satwik and Chirag showcased impeccable form throughout the tournament, winning all their matches in straight games. Their dominant performance was highlighted in the final where they defeated China's Chen Bo Yang and Liu Yi 21-15, 21-15 in just 46 minutes, securing their second Thailand Open men's doubles title.

The Indian pair first rose to the pinnacle of the world rankings on October 10, 2023, after their groundbreaking gold medal win at the Asian Games in Hangzhou, China. However, their reign was short-lived as Liang and Wang reclaimed the top spot three weeks later.

ANKIT/IANS/ 1804 HRS